మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

తెలంగాణచౌక్, మార్చి 6: మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించనున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన వేలాల, కాళేశ్వరం, దుబ్బరాజన్న, పొట్లపల్లి, వేములవాడకు ప్రత్యేకంగా బస్సులను నడిపించేలా ఏర్పాట్లు చేస్తున్నది. గోదావరిఖని, మంథని డిపోల నుంచి వేలాలకు 80 బస్సులు, కాళేశ్వరానికి 25, పొట్లపల్లికి హుస్నాబాద్ డిపో నుంచి 15 బస్సులు, వేములవాడ రాజన్న క్షేత్రానికి అన్ని డిపోల నుంచి 940 బస్సులను నడిపించనున్నారు. కరీంనగర్ బస్టాండ్ నుంచి ప్రతి పది నిమిషాలకో బస్సు వేములవాడకు నడిచేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా, మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని, ఈ నెల 7, 8, 9 తేదీల్లో మూడు రోజులపాటు శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడిపిస్తామని కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు.

ఫార్మసీ విద్యా దినోత్సవం

తిమ్మాపూర్, మార్చి 6: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ ఫార్మసీ కళాశాలలో ప్రొఫెసర్ మహదేవ్ లాల్ జయంతి సందర్భంగా బుధవారం ఫార్మసీ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ అకాడమీ ఎండీ డాక్టర్ దినేష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తుపై వారిలో ఉన్న అపోహలను తొలగించారు. అలాగే జీ –పాట్ ప్రవేశ పరీక్ష గురించి వివరించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి, వినోద్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

బల్దియాకు ఇరిగేషన్ అధికారుల లేఖ

కార్పొరేషన్, మార్చి 6: నగరంలోని పలు డివిజన్లలో రోజు విడిచి రోజు మంచి నీటి సరఫరా అవుతుండగా, పలు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. దీంతో బల్దియా అధికారులు ఎల్ఎండీలో నీటి మట్టం తక్కువ కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీంతో మంచినీటి సరఫరా కోసం ఈ నెల 22 నుంచి వచ్చే నెల 10 వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎల్ఎండీ ఇంజినీరింగ్ చీఫ్ రెండు రోజుల క్రితం లేఖ రాశారు. కాగా, ఎల్ఎండీలో 6.8 నుంచి 5.3 టీఎంసీల నీళ్లు ఉంటాయని పేర్కొన్నారు. దీంతో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని బల్దియాకు సూచించారు.

WANTED

jobs

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

CHANGE OF NAME

★ I Adlagatla Ajay Kumar, S/o. Nadipi Rajam, H.No. 3-89/2, Mohan Raopet (Village), Korutla (Mdl) Jagithyal (Dist), Pin: 505453, Telangana (State) changed my name as ADLAGATTA RAJESHAM S/O. ADLAGATTA NADIPI RAJAM.
TTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాల్సిందే

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ధర్నా

చిగురుమామిడి: హుస్నాబాద్‌లో ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

మానకొండూర్/చిగురుమామిడి/హుజూరాబాద్ టౌన్/ చొప్పదండి, మార్చి 6: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని పల్లెమీద చౌరస్తావద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు, ప్రస్తుత మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవద్దని, తాము అధికారంలోకి రాగానే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని ప్రజలకు చెప్పారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, అనిల్ కుర్మాచలం, జడ్పీటీసీలు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో, సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, వాటిని తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సంగెం ఐలయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్నెబోయిన శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్ బర్మావత్ యాదగిరినాయక్, సీనియర్ నాయకులు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి, కొలిపాక సమ్మయ్య, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలో జరిగిన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఏనాడూ ప్రజలు కష్టాలు పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 నెలలు కాకముందే ప్రజలు రోడ్డు పైకి వచ్చే పరిస్థితులు నెలకొన్నాయని దుయ్యబట్టారు. అనంతరం ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గడ్డం చుక్కారెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్లు చీకట్ల రాజశేఖర్, కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, మాజీ సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, సురేశ్, నెరుమట్ల మల్లేశం, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, గుంట రవి, నాయకులు బందారపు అజయ్‌కుమార్ గౌడ్, నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్, జహీర్, దండె కృష్ణ, గ్యాజంగి రాములు, వడ్లకొండ శ్రీనివాస్, గాండ్ల లక్ష్మణ్, నరేశ్‌రావన్, పెద్దెల్లి అనిల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి తగిన గుర్తింపు

- కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, మార్చి 6: క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రసమయి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ అధ్యక్షతన బుధవారం మానకొండూర్‌లోని మీనాక్షి కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన పార్టీ మండల కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 12 న కరీంనగర్‌లో నిర్వహించే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభకు మండలం నుంచి దాదాపు నాలుగు వేల మందిని తరలించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటికే పలు గ్రామాల్లో సాగు, తాగునీటి కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్చి చివరి వరకు నీటి కష్టాలు తీర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడడం ఖాయమని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, మానకొండూర్, ఊటూర్ సహకార సంఘాల చైర్మన్లు నల్ల గోవిందరెడ్డి, ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, నాయకులు గంప వెంకన్న, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కిరణ్‌గౌడ్, ఆడప శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, మార్చి 6: కరీంనగర్‌లో ఈ నెల 12 న నిర్వహించే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని వైశ్య భవన్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ చొప్పదండి పట్టణ, మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎండగట్టాలని కోరారు. కేసీఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ నేతలు హాజరు కావాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ సభకు మండలం నుంచి అన్ని విభాగాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గడ్డం చుక్కారెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్లు చీకట్ల రాజశేఖర్, కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, మాజీ సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, సురేశ్, నెరుమట్ల మల్లేశం, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, గుంట రవి, నాయకులు బందారపు అజయ్‌కుమార్‌గౌడ్, నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్, జహీర్, దండె కృష్ణ, గ్యాజంగి రాములు, వడ్లకొండ శ్రీనివాస్, గాండ్ల లక్ష్మణ్, నరేశ్‌రావన్, పెద్దెల్లి అనిల్, మహేశ్ పాల్గొన్నారు.

వాడివేడిగా బల్దియా బడ్జెట్ సమావేశం



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మార్చి 6: కరీంనగర్ నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.577 కోట్లతో రూపొందించిన అంచనా బడ్జెట్‌కు పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం సర్వసభ్య సమావేశం కొనసాగింది. ఇందులో నగరంలో రోజూ మంచినీటి సరఫరాపై వాడివేడిగా చర్చ జరిగింది. మూడేళ్లుగా ఏ విధంగా రోజూ మంచినీటి సరఫరా చేస్తున్నారో ఈ వేసవిలో కూడా చేయాలని పాలకవర్గ సభ్యులు పట్టుబట్టారు. ఎల్ఎండీలో నీటి మట్టం తగ్గితే మధ్య మానేరు నుంచి నీటిని విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు. ఇప్పటికే పలు డివిజన్లలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. నగరంలో రోజూ మంచినీటి సరఫరా చేసేందుకు ఎల్ఎండీలోకి మధ్య మానేరు నుంచి నీటిని విడుదల చేయాలని పాలకవర్గ సభ్యులంతా తీర్మానం చేశారు. తీర్మాన కాపీలను కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు.

మంచినీటి సమస్యపై చర్చ

తమ డివిజన్లలో రోజూ మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని పాలకవర్గ సభ్యులు గంట కళ్యాణి, కంసాల శ్రీనివాస్, చాడగొండ బుచ్చిరెడ్డి, ఐలేందర్‌యాదవ్ కోరారు. ఎల్ఎండీలోకి మధ్య మానేరు నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేకపోతే ఎస్సారెస్పీ నుంచి విడుదల చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. దీంతో మేయర్ సునీల్‌రావు ఎల్ఎండీలో 10 టీఎంసీల నీటి నిల్వ ఉండేలా చూడాలని తీర్మానం ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. బడ్జెట్ సమావేశానికి కలెక్టర్, లోకల్ బాడీ కలెక్టర్ హాజరు కావాల్సి ఉండగా, ఎందుకు రాలేదని సభ్యుడు రవీందర్‌సింగ్ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన మేయర్, కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో బీజీగా ఉండడంతో రావడం లేదని ముందుగానే సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. నగరంలో సీఎం అస్యూరెన్స్ నిధులు రూ.130 కోట్లతో ప్రారంభించిన పనులు త్వరగా పూర్తి చేయాలని పాలకవర్గ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలని సభ్యులు కోరారు. అనంతరం మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అంచనా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. బల్దియా ఆదాయాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎల్ఎండీలో 10 టీఎంసీలు ఉండేలా మధ్య మానేరు, ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయాలని తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు.

అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టరేట్, మార్చి 6: లోక్‌సభ ఎన్నికల్లో అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య సదస్సులో భాగంగా జిల్లా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు నిర్వహించిన స్వీప్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు ఓటు ప్రాధాన్యతను వివరించాలని విద్యార్థులకు సూచించారు. క్యూఆర్ కోడ్‌తో కూడా పోలింగ్ స్టేషన్లను గుర్తించవచ్చని, దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంకల్ప పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రవీందర్, డీఈవో జనార్దన్‌రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో రైతులకు మేలు: కలెక్టర్

వీసీకి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 6: రైతులకు శాస్త్ర సాంకేతికతతో ఎంతో మేలు జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పరిజ్ఞానాన్ని వారికి అందించేందుకే రైతు నేస్తం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం వర్చువల్ ద్వారా రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించగా, తిమ్మాపూర్ రైతు వేదికలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు నేస్తం కార్యక్రమాన్ని వినియోగించుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయానికి సాంకేతికతను జోడించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ, రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవనాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో విజయ్ కుమార్, ఏవో సురేందర్ రెడ్డి, నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, గంకిడి లక్ష్మీరెడ్డి, పోలు రాము, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేకుర్తి దవాఖానలో ఏటీఎం ప్రారంభం

విద్యానగర్, మార్చి 6: రేకుర్తి కంటి దవాఖానలో ఏర్పాటు చేసిన ఏటీఎంను బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో దవాఖాన చైర్మన్ కొండ వేణుమూర్తి, బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ నారాయణ మిశ్రా, బ్రాంచ్ హెడ్ భాస్కర్ రావు, దవాఖాన వైస్ చైర్మన్ సురేశ్, కోశాధికారి బొమ్మ పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి



తిరుపతిని అభినందిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్, మార్చి 6: దుర్శేడ్ సొసైటీ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులతో పాటు చైర్మన్ కృషి చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. దుర్శేడ్ సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన తోట తిరుపతి బుధవారం డైరెక్టర్లతో కలిసి నగరంలోని మీసేవ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, తోట తిరుపతిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, నాయకుడు వేణుమాధవరావు, సింగిల్ విండో డైరెక్టర్లు గాజుల అంజయ్య, అంజలి, బిజిలి పోషాలు, రమేశ్‌గౌడ్, వేల్పుల రమేశ్, తిరుపతి, రాజ్‌కమల్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

కరీంనగర్ రూరల్, మార్చి 6: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మెప్మా డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి పిలుపునిచ్చారు. నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ సమత ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుష్మ, అకాడమిక్ కో–ఆర్డినేటర్ లలితా అశ్విని, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కే లావణ్య, గ్రంథాలయాధికారి మోహన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

వీణవంక, మార్చి 6: పట్టాదారు సంతకం ఫోర్జరీ చేసి భూమిని మరొకరి పేరిట బదలాయించిన ఘటనలో తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి.. వీణవంక తహసీల్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్‌గా గతంలో పని చేసిన కే అరుణ్ చౌదరి, సుకాసి సురేశ్, నీల పూర్ణచందర్, మహ్మద్ అక్బర్ నలుగురు కుమ్మక్కై, వీణవంక గ్రామ శివారులో గల సర్వే నంబర్ 1224/ఏలోని ఆరు గుంటలు, సర్వే నంబర్ 1230/21లోని 16 గుంటల భూమిని పట్టాదారు సంతకం ఫోర్జరీ చేసి, తహసీల్దార్ ఎన్నికల విధుల్లో తీరిక లేకుండా ఉన్న సమయంలో సుకాసి సురేశ్ పేరిట పట్టా చేశారు. కాగా, ప్రభుత్వాన్ని, తనను మోసం చేశారని తహసీల్దార్ తిరుమల్‌రావు బుధవారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

కేక్ కట్ చేస్తున్న జడ్పీ వైర్‌పర్సన్ కనుమల్ల విజయ, డాక్టర్ మాధవి, తదితరులు

ముందస్తు మహిళా దినోత్సవం

కొత్తపల్లి, మార్చి 6: నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ హాజరై మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, ఇరుమల్ల శారద, చకిలం రంజిత, పద్మావతి, సరస్వతి, జ్యోతిశ్రీ, సునీత, సబిత, విజయలక్ష్మి, హరిప్రియ, సరిత, లలిత, మేరి, రాధిక, సుమలత, శైలజ, లక్ష్మి, పద్మ, నరసింహస్వామి, శ్రీనివాస్, కిరణ్ కుమార్, కేషవరెడ్డి, రాజేశ్ భరద్వాజ్, కిషన్, రవీందర్‌రెడ్డి, జలాలుద్దీన్ అక్బర్, కరుణాకర్, కిషన్, రాజేశ్వర్‌రావు, నర్సయ్య, కొండయ్య, నగేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యానగర్/కార్పొరేషన్, మార్చి 6: నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి, ఫుడ్ కమిషన్ సభ్యురాలు భారతి, జిల్లా సఖీ సెంటర్ నిర్వాహకురాలు లక్ష్మి, గాయని ఒల్లాల వాణి, ఆర్‌వీకే సంస్థ అధ్యక్షురాలు రుద్ర రాధ, ఇరిగేషన్ విభాగం డీఈఈ మమత హాజరై కేక్ కట్ చేశారు. మహిళా నాయకురాళ్లు గంటల రేణుక, రజినీ, చిగిరి శోభ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, మార్చి 6: నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లమ్మ, నాయకురాళ్లు లక్ష్మి, అంజలి, శారద, ధనలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు. అలాగే, ఆర్టీసీ డిపో–1లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలను రీజియన్ పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా కండక్టర్లు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు స్వరూపారాణి, ఆర్ఎం సుచరిత, డిప్యూటీ ఆర్ఎం సత్యనారాయణ, డీఎంలు మల్లయ్య, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 6: ఆలయాల అభివృద్ధికి పాలకవర్గంతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం నల్లగొండలోని శ్రీసీతారామచంద్రస్వామి సహిత లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో అర్చకులు ఆయన పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయాల భూములు కబ్జా అవుతున్నాయని, ఆస్తులు దోపిడీకి గురవుతున్నాయని తెలిపారు, దేవుడి ఆస్తులు కాపాడుతూ సేవ చేయాలని పాలకవర్గానికి సూచించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఆలయ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు దన్నమనేని సురేందర్ రావు, మార్క మొండయ్య, జనార్దన్ రెడ్డి, నర్సయ్య, కొండయ్య, ఎంపీటీసీ రమేశ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

జమ్మికుంట, మార్చి6: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోగల శ్రీమహాదేవ లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య శివ పార్వతుల కల్యాణం కనుల పండువగా సాగింది. కల్యాణ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు దంపతులు హాజరయ్యారు. స్వామి–అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 6: నగరంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంపు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనులు చేపడుతున్నందున గురువారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్–2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫండస్ స్కూల్ ఏరియా, భగత్‌నగర్ రోడ్ నంబర్ 5 నుంచి 9 వరకు, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నుంచి బృందావన్ ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతానికి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అలకాపురికాలనీ, ఎన్టీఆర్ విగ్రహం, కోతిరాంపూర్, గణేశ్ నగర్, హనుమాన్ నగర్, ధోబీవాడ, కట్టరాంపూర్ ఏరియా, తిరుమల్ నగర్, వినాయక నగర్, శ్రీనివాస్ నగర్, గౌతమినగర్, మైవిలేజ్ వెనుక ప్రాంతాలకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

చిగురుమామిడి, మార్చి 6: మండలంలోని చిగురుమామిడి, పీచుపల్లి, బొమ్మనపల్లి గ్రామాల్లో రూ.48 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, ఎంపీడీవో బాసం మధుసూదన్, ఎంపీటీలు పెసరి జమున, మిట్టపల్లి మల్లేశం గ్రామ ప్రత్యేకాధికారులు శ్రీనివాస్ రెడ్డి, వినయ్ సాయి, పంచాయతీ కార్యదర్శులు క్షమారాణి, వెంకటరమణ, రమణారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్, సదానందం, కనకయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

యువత కష్టపడే తత్వం పెంచుకోవాలి

తిమ్మాపూర్, మార్చి 6: యువత కష్టపడే తత్వం పెంచుకోవాలని కలెక్టర్ సత్పతి సూచించారు. మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నైబర్ వుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులతో మాక్ పార్లమెంట్, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం అధికారి వెంకట రాంబాబు, తహసీల్దార్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి వైస్ ఎంపీపీకి అభినందన

కార్పొరేషన్, మార్చి 6: కొత్తపల్లి వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్‌ను బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రూప్‌సింగ్ శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు గుగులోతు తిరుపతి, రాజూ నాయక్, తిరుపతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

భగవతి విద్యార్థులు ప్రతిభ

కమాన్‌చౌరస్తా, మార్చి 6: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా క్విజ్ పోటీల్లో భగవతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు పాఠశాల చైర్మన్ రమణారావు పేర్కొన్నారు. పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులను అభినందించారు.

డీఎంఈని కలిసిన మెడికల్ కౌన్సిల్ మెంబర్

విద్యానగర్, మార్చి 6: హైదరాబాద్‌లోని కార్యాలయంలో డీఎంఈ డాక్టర్ వాణిని బుధవారం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బండారి రాజ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సదుపాయాల గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

కిమ్స్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

కొత్తపల్లి, మార్చి 6: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కిమ్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను బుధవారం విద్యా సంస్థల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు ప్రారంభించారు. కిమ్స్ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు అర్జునరావు, అనూష్‌రెడ్డి, నవీన్, కృష్ణమోహన్, ఆదినారాయణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కలెక్టరేట్, మార్చి 6: మహిళా చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ సూచించారు. పట్టణంలోని మైనారిటీ బాలికల వసతి గృహంలో బుధవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేశ్, వసతి గృహం నిర్వాహకురాలు అర్షియా ఫాతిమా, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూరాబాద్ టౌన్, మార్చి 6: హుజూరాబాద్ మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని విజ్ఞాన్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య హాజరై మాట్లాడారు. ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ ఫస్ట్ అడిషనల్ జేఎంఎఫ్‌సీ పద్మసాయిశ్రీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే భగవాన్‌రెడ్డి, లోక్ అదాలత్ మెంబర్ కే సమ్మయ్య, న్యాయవాదులు కే విజయరెడ్డి, సీహెచ్ భానుకిరణ్, వీ మాధవి, పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వర్ యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్ తిరుపతియాదవ్ పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్: ఎంపీ బండి

శంకరపట్నం/మానకొండూర్‌రూరల్, మార్చి 6: కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. బుధవారం శంకరపట్నం మండలం గద్దపాక నుంచి మానకొండూర్ వరకు కొనసాగిన ప్రజాహిత యాత్రలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'మళ్లీ మీరు చెయ్యికి ఓటేస్తే నెత్తిన చెయ్యి పెడతారు.. చేతులు జోడించి మొక్కుతున్న.. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించండి'.. అంటూ అభ్యర్థించారు. ఆయా మండలాల నాయకులు ఉన్నారు.